Eastern Power
Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ

Corporate Communication Wing
Seethammadhara,
Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:dgm_cc@apeasternpower.com

## పత్రికాప్రకటన

# తుపాను ప్రాంతాల్లో దెబ్బతిన్న విద్యుత్ లైన్లను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ

**కార్పొరేట్ కార్యాలయంలోని ప్రధాన కంట్రోల్ రూంలో పర్యవేక్షించిన ఏపీఈపీడీసీఎల్ సీఎండీ శ్రీ అహ్మద్ నదీమ్**

ఉత్తరాంధ్రా ఉభయ గోదావరి జిల్లాల్లోని లైలా తుపాను బీభత్సానికి దెబ్బతిన్న విద్యుత్ లైన్లను పరికరాలను యుద్ధప్రాతిపధికన పునరుద్ధరించి విద్యుత్ సరఫరాకు ఎలాంటి విఘాతం కలగకుండా ఏపీఈపీడీసీఎల్ అధికారులు చర్యలుతీసుకున్నారు. తుపాను తీవ్రతను అంచనావేసిన ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ (ఏపీఈపీడీసీఎల్) సీఎండీ శ్రీ అహ్మద్ నదీమ్ విద్యుత్ శాఖ అధికారులను ముందుగానే అప్రమత్తంచేశారు. గురువారం ఉదయం నుంచి విద్యుత్ సంఘరా పరిస్థిని సీఎండీ స్వయంగా కార్పొరేట్ కార్యాలయంలో ని ప్రత్యేక కంట్రోల్ రూంలో పర్యవేక్షించి అధికారులకు సూచనలు సలహాలు ఇచ్చారు. జిల్లా కేంద్రాల్లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూంలనుంచి అందిన సమచారం మేరకు ఆయా ప్రాంతాలకు ప్రత్యేక బృందాలను పంపించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడానికి చర్యలుతీసుకున్నారు. తుపాను ప్రారంభమైన రోజునుంచి ఇప్పటివరకు కంపెనీ పరిధిలోని ఐదు జిల్లాల్లో 33/11 కె.వి. సబ్‌స్టేషన్లు 46 పాడవగా వాటిలో 44 బాగుచేశారు మిగతా రెండింటిని ఈరోజు రాత్రికి బాగుచేయడానికి ప్రయత్నిస్తున్నారు. 33 కె.వి. ఫీడర్లు 66 పాడవగా 56 బాగుచేశారు 10 ఇంటిని రాంత్రి సమయానికి పూర్తిచేయడానికి ప్రయత్నిస్తున్నారు. 33 కె.వి. పోల్లు 3 పడిపోగా వాటిని ఇంకా బాగుచేయాల్సి ఉంది. 11 కె.వి. ఫీడర్లు 404 పాడవగా 379 బాగుచేశారు మరో 25 వాటిని బాగుచేయడానికి ప్రయత్నిస్తున్నారు. 11 కె.వి. స్థంబాలు 68 కులిపోగా 14 వాటిని బాగుచేశారు మిగిలిన 54 చేయాల్సి ఉంది. లో ట్రాన్స్ మిషన్ (ఎల్.టి.) లైన్లు 24.76 కిలో మీటర్ల పొడవున పడిపోయాయి ఇప్పటివరకు ప్రత్యేక సహాయక బృందాలు 18.76 కిలో మీటర్ల లైన్లను తిరిగి వేశారు మరో 6 కిలో మీటర్లను వేయాల్సిఉంది. లో ట్రాన్స్ మిషన్ స్థంబాలు 167 పాడవగా వాటిలో 17 వాటిని సరిచేశారు మిగతా 150 సరిచేయాల్సి ఉంది.

ఐదు జిల్లాల పరిధిలో 459 విద్యుత్ పంపిణి ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతినగా 237 వాటిని బాగుచేసి విద్యుత్ సరఫరాఇచ్చారు. 222 వాటికి ఇంకా ఇవ్వాల్సి ఉంది. కంపెనీ పరిధిలోని 7 మున్సిపాలిటీలకు విద్యుత్ సరఫరా అంతరాయంకలగగా వెంటనే ప్రత్యేక బృందాలు విద్యుత్ పునరుద్ధరించాయి. 39 మండల కేంద్రాలకు విద్యుత్ సరఫరా చేయడంలో ఆటంకం కలుగగా వెంటనే విద్యుత్ పునరుద్ధరించారు. కంపెనీ పరిధిలోని 609 గ్రామాలకు విద్యుత్ సరఫరాలో ఆటంకం కలిగింది వెంటనే ప్రత్యేక బృందాలు 570 గ్రామాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. కంపెనీ పరిధిలోని 1,83,723 సర్వీసులకు విద్యుత్ సరఫరా నిలిచిపోయినట్లు ఫిర్యాదులు రావడంతో సిబ్బంది సకాలంలో స్పందించి 1,71,977 సర్వీసులకు విద్యుత్ పునరుద్ధరించారు. ఇంకా ఈ రాంత్రికి మిగిలిన 11,746 సర్వీసులకు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి ప్రయత్నిస్తున్నారు.

## ప్రత్యేక బృందాలను అభినందిన సీఎండీ

తూపాను తీవ్రతలోనూ విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఆటంకం కలుగకుండా చర్యలుతీసుకుంటున్న సంస్థ అధికారులను సిబ్బంది సీఎండీ అహ్మద్ నదీమ్ అభినందించారు. తుపాను ప్రభావం ఇంకా వున్నందున సిబ్బంది అందరు అప్రమత్తంగా ఉండాలని కోరారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. తుపాను వల్ల కలిగిన ఇప్పటివరకు నష్టాన్ని సుమారు కోటి రూపాయలుగా అంచనావేశామని ఆయన తెలిపారు. విద్యుత్ సరఫరా పర్యవేక్షణకు నియమించిన ప్రత్యేక బృందాలు నిరంతరంగా పనిచేస్తారని ఆయన తెలిపారు. విద్యుత్ సమస్యలు ఉత్పన్నం అయితే కార్పరేట్ కార్యాలయంలోని కంట్రోల్ రూం నెంబరు 0891-2582333ను సంప్రదించాలని ఆయన సూచించారు. విశాఖపట్నం సర్కిల్ కార్యాలయంలో కంట్రోల్ రూం నెంబరు 0891-2718091, శ్రీకాకుళంలోని 08942-227361,విజయనగరంలో 08922-222942,రాజమండ్రిలో 0883-2463354 లేదా 2401405, ఏలూరులో 08812-231287 లేదా 9440902926 కంట్రోల్ రూంలను ప్రజలు సంప్రదించాలని కోరారు.

## తగ్గిన విద్యుత్ వినియోగం

వేసవి తాపం తగ్గడంతో ఒక్కసారిగా విద్యుత్ వినియోగం తగ్గింది వేసవికాలంలో 1300 మెగా వాట్ల నుంచి 1500 మెగా వాట్ల విద్యుత్ వినియోగించగా ఒక్కసారిగా గురువారం సాయత్రానికి 913 మెగా వాట్ల విద్యుత్ వినియోగం నమోదైయింది.

Sd-

Dy.General Manager-Corporate Communication
APEPDCL::Visakhapatnam

To
All the Bureau Chiefs/Staff Reporters,
Print and Electronic Media,
Visakhapatnam/Rajahmundry/Eluru/
Vizianagaram/Sikakulam

PNo: CCW/APEPDCL/Issued on Date:20-05-10/2